10) ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1) మెస్సర్స్ హారిత ఎంటర్‌ప్రైజెస్, ప్రొ॥ శ్రీ ఘంటా జగన్నాధరావు (ప్రొప్రయిటర్), డి.నెం. 4-304, 1వ లైన్, పండరీపురం, చిలకలూరిపేట, గుంటూరు, ఏపి-522616. 2) మెస్సర్స్ వెంకట లక్ష్మి ఆగ్రో ప్రొడక్ట్స్, ప్రొ॥ శ్రీ ఘంటా శ్రీనివాసరావు (ప్రొప్రయిటర్), ఆఫీస్: ఫ్లాట్ నెం. 203, మౌర్య క్లాసిక్, 1వ లైన్, శ్యామల నగర్, గుంటూరు, ఏపి – 522006. 3) శ్రీ ఘంటా జగన్నాధరావు, తండ్రి : మస్తానయ్య, ఆర్/ఓ. డి.నెం. 4-304. 1వ లైన్, పండరీపురం, చిలకలూరిపేట, గుంటూరు, ఏపి-522616. 4) శ్రీమతి ఘంటా తిరుపతమ్మ, భర్త : జగన్నాధరావు, ఆర్/ఓ. డి.నెం. 4-304, 1వ లైన్, పండరీపురం, చిలకలూరిపేట, గుంటూరు, ఏపి-522616. 5) శ్రీమతి ఘంటా శ్రీనివాసరావు, తండ్రి : మస్తానయ్య, ఆర్/ఓ. ఫ్లాట్ నెం. 203, మౌర్య క్లాసిక్, 1వ లైన్, శ్యామల నగర్, గుంటూరు, ఏపి – 522007. 6) శ్రీమతి తేలప్రోలు భాగ్యలక్ష్మి, ఆర్/ఓ. డి.నెం. 4-304, 1వ లైన్, పండరీపురం, చిలకలూరిపేట, గుంటూరు, ఏపి-522616. 7) శ్రీమతి ఘంటా సాయి దివ్య, భర్త : ఘంటా శ్రీనివాసరావు, ఆర్/ఓ. ఫ్లాట్ నెం. 203, మౌర్య క్లాసిక్, 1వ లైన్, శ్యామల నగర్, గుంటూరు, ఏపి – 522006. 8) మెస్సర్స్ తిరుమల టిని ఆయిల్ మిల్స్, కేరాఫ్ శ్రీ ఘంటా జగన్నాధరావు, డి.నెం. 4-304, 1వ లైన్, పండరీపురం, చిలకలూరిపేట, గుంటూరు, ఏపి-522616.
బకాయి మొత్తం : హారిత ఎంటర్‌ప్రైజెస్ : ది. 19-10-2022 నాటికి బకాయి మొత్తం రూ. 40,14,170-98 పై (అక్షరాలా నలభై లక్షల పద్నాలుగు వేల నూట డెబ్బై రూపాయల తొంభై ఎనిమిది పైసలు మాత్రమే) + ది. 20-10-2022 నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
వెంకట లక్ష్మి ఆగ్రో ప్రొడక్ట్స్ : ది. 31-07-2018 నాటికి బకాయి మొత్తం రూ. 3,62,47,255-46 పై (అక్షరాలా మూడు కోట్ల అరవై రెండు లక్షల నలభై ఏడు వేల రెండు వందల యాభై ఐదు రూపాయల నలభై ఆరు పైసలు మాత్రమే) + ది. 01-08-2018 నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
ఆస్తి వివరములు : ఆస్తి నెం. 1 : శ్రీమతి తేలప్రోలు భాగ్యలక్ష్మి గారి పేరిట గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, జె.కె.సి. కాలేజి రోడ్డు, 6వ లైన్, విజయపురి కాలనీ, మైత్రి హోమ్స్ వెనుక, దగ్గరి డోర్ నెం. 11-260, కొరిటిపాడు, డి.నెం. 62/ఏ వద్ద 265.5 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ నివాస స్థలమునకు హద్దులు : తూర్పు : 26.5 అ॥ వెడల్పుగల రోడ్డు – 44.9 అ॥, దక్షిణం : 40 అ॥ రోడ్డు – 53.6 అ॥, పడమర : ఇతరులకు చెందిన ప్లాట్ నెం. 16కి చెందిన ఆస్తి – 44.9 అ॥, ఉత్తరం : కారసాని కులీందర్‌రెడ్డి & బొడ్డిపాటి వెంకట రెడ్డి గార్లకి చెందిన ఆస్తి – 53.6 అ॥ (రిజిస్టర్ సేల్ డీడ్ నెం. 8847/2003, తేది : 30-08-2003)

రిజర్వు ధర : రూ. 1,22,08,000/- ధరావత్తు : రూ. 12,20,800/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

ఆస్తి నెం. 2 : శ్రీ ఘంటా జగన్నాధరావు గారి పేరిట గుంటూరు జిల్లా, చిలకలూరిపేట మున్సిపాలిటీ, కెనరా బ్యాంకు దగ్గర, బాలాజీ నిలయం ఎదురు, పండరీపురం 1వ లైన్, డోర్ నెం. 4-304, డి.నెం. 146, పురుషోత్తమపట్నం లోని 363 చ॥గ॥ (121 + 242) విస్తీర్ణంలోని ఖాళీ నివాస స్థలమునకు హద్దులు : 121.00 చ॥గ॥ల ఆస్తికి హద్దులు : సేల్ డీడ్ నెం. 1788/1974. : తూర్పు : సర్కార్ రోడ్డు – 17.00 లింకులు, దక్షిణం : జీ. రోశయ్య మరియు ఇతరుల ఆస్తి – 150.00 లింకులు, పడమర : సర్కార్ రోడ్డు – 17.00 లింకులు, ఉత్తరం : సొంత ఆస్తి – 150.00 లింకులు, (రిజిస్టర్ సేల్ డీడ్ నెం. 1788/1947, తేది : 04-04-1974). హద్దులు : 242.00 చ॥గ॥ల ఆస్తికి హద్దులు : సేల్ డీడ్ నెం. 1785/1974. : తూర్పు : సర్కార్ రోడ్డు – 33.00 లింకులు, దక్షిణం : సొంత ఆస్తి – 150.00 లింకులు, పడమర : సర్కార్ రోడ్డు – 33.00 లింకులు, ఉత్తరం : జి. అంజేశ్వరరావుకు విక్రేత ద్వారా పైగా విక్రయించబడినది – 150.00 లింకులు, (రిజిస్టర్ సేల్ డీడ్ నెం. 1785/1947, తేది : 04-04-1974)

రిజర్వు ధర : రూ. 1,11,85,000/- ధరావత్తు : రూ. 11,18,500/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

ఆస్తి నెం. 3 : మెస్సర్స్ తిరుమల టిని ఆయిల్ మిల్స్ కి బాధ్యత వహిస్తున్న 1) శ్రీమతి ఘంటా తిరుపతమ్మ 2) శ్రీ ఘంటా జగన్నాధరావు గార్ల పేరిట గుంటూరు జిల్లా, చిలకలూరిపేట మండలం, యాడవల్లి గ్రామం & గ్రామ పంచాయితీ, ఎన్‌టిఆర్ విగ్రహం & గవర్నమెంట్ యం.పి.పి. స్కూలు దగ్గర, యాడవల్లి గ్రామం, డి.నెం. 247-ఎ, 208-బి, 219 ల వద్ద 3485 చ॥గ॥ (581 + 2904) విస్తీర్ణంలోని స్థలము అందలి పాత షెడ్ (నిర్మాణాలకి ప్లాన్ అప్రూవ్ అయినది) కి హద్దులు : 2904.00 చ॥గ॥ల ఆస్తికి హద్దులు : తూర్పు : జె. కోటయ్య & ఇతరులకు చెందిన ఆస్తి, దక్షిణం : వి. నరసింహారావు మరియు జె. కృష్ణమూర్తి & ఇతరులకు చెందిన ఆస్తి, పడమర : జె. కోటయ్య & ఇతరులకు చెందిన ఆస్తి, ఉత్తరం : పంచాయితీ బజారు, (రిజిస్టర్ సేల్ డీడ్ నెం. 3243/1983, తేది : 24-11-1983). హద్దులు : 581.00 చ॥గ॥ల ఆస్తికి హద్దులు : తూర్పు : విక్రేతలకు చెందిన ఆస్తి – 95.00 అ॥, దక్షిణం : విక్రేతలకు చెందిన ఆస్తి – 55.00 అ॥, పడమర : 20 లింకుల పాత్ వే – 95.00 అ॥, ఉత్తరం : జె. వెంకటేశ్వర్లు & ఇతరులకు చెందిన ఆస్తి – 55.00 అ॥, (రిజిస్టర్ సేల్ డీడ్ నెం. 3091/1988, తేది : 17-12-1988)

రిజర్వు ధర : రూ. 52,27,000/- ధరావత్తు : రూ. 5,22,700/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

ఆస్తి నెం. 4 : శ్రీ ఘంటా జగన్నాధరావు గారి పేరిట గుంటూరు జిల్లా, చిలకలూరిపేట మున్సిపాలిటీ, భావనారుషి నగర్, వైఎస్ఆర్ విగ్రహం దగ్గర, బ్లాక్ నెం. 34, దగ్గరి ఇంటి నెం. 241. దగ్గరి డి.నెం. 34-446, పురుషోత్తపట్నం వద్ద డి.నెం. 211/ఏ3 నందు 191.50 చ॥గ॥ల విస్తీర్ణంలోని నివాస స్థలమునకు హద్దులు : తూర్పు : చిన్నం రామారావు & ఇతరులకు చెందిన ఆస్తి – 28.09 అ॥, దక్షిణం : ఎస్. వెంకట నరసయ్య & ఇతరులకు చెందిన ఆస్తి – 60.0 అ॥, పడమర : 36 లింకుల వెడల్పు బజారు – 28.9 అ॥, ఉత్తరం : జి. తిరుపతమ్మ గారి ఆస్తి – 60.0 అ॥, (రిజిస్టర్ సేల్ డీడ్ నెం. 421/2015, తేది : 19-01-2015).

రిజర్వు ధర : రూ. 11,49,000/- ధరావత్తు : రూ. 1,14,900/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

ఆస్తి నెం. 5 : శ్రీమతి ఘంటా తిరుపతమ్మ గారి పేరిట గుంటూరు జిల్లా, చిలకలూరిపేట మున్సిపాలిటీ, భావనారుషి నగర్, వైఎస్ఆర్ విగ్రహం దగ్గర, బ్లాక్ నెం. 34, దగ్గరి ఇంటి నెం. 241. దగ్గరి డి.నెం. 34-446, పురుషోత్తపట్నం వద్ద డి.నెం. 211/ఏ3 నందు 191.66 చ॥గ॥ల విస్తీర్ణంలోని నివాస స్థలమునకు హద్దులు : తూర్పు : చిన్నం రామారావు & ఇతరులకు చెందిన ఆస్తి – 28.7 అ॥, దక్షిణం : ఘంటా జగన్నాధరావు గారి ఆస్తి – 60.00 అ॥, పడమర : 36 లింకుల వెడల్పు బజారు, ఉత్తరం : బి. వెంకటేశ్వర్లు & ఇతరులకు చెందిన ఆస్తి – 60.0 అ॥, (రిజిస్టర్ సేల్ డీడ్ నెం. 420/2015, తేది : 19-01-2015).

రిజర్వు ధర : రూ. 11,49,000/- ధరావత్తు : రూ. 1,14,900/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

ఆస్తి నెం. 6 : శ్రీ ఘంటా జగన్నాధరావు గారి పేరిట చిలకలూరిపేట మండలం, ఎన్‌టిఆర్ విగ్రహం దగ్గర, టుబాకో గోడౌన్ ప్రక్కన, యాడవల్లి గ్రామం & పంచాయితీ, యాడవల్లి డి.నెం. 220/2, 247/ఏ, 247/బి, 247/బి2 వద్ద య. 2.50 సెంట్ల విస్తీర్ణంలోని స్థలమునకు హద్దులు : ఐటమ్ నెం. 1 : తూర్పు : ధూళిశెట్టి గోపయ్య మరియు ఇతరులకు చెందిన ఆస్తి, దక్షిణం : డి.నెం. 247/బి2, పడమర : డి.నెం. 220/2, ఉత్తరం : వెలగశెట్టి రాఘవయ్య గారి ఆస్తి, య. 1.67 సెంట్లు (రిజిస్టర్ సేల్ డీడ్ నెం. 1283/1987, తేది : 20-07-1987). ఐటమ్ నెం. 2 : తూర్పు : ధూళిశెట్టి గోపయ్య మరియు ఇతరులకు చెందిన ఆస్తి, దక్షిణం : డొంక, పడమర : అకుల వెంకటేశ్వర్లు మరియు ఇతరులకి చెందిన ఆస్తి, ఉత్తరం : డి.నెం. 247/ఏ కి చెందిన భూమి, య. 0.58 సెంట్లు (రిజిస్టర్ సేల్ డీడ్ నెం. 1283/1987, తేది : 20-07-1987). ఐటమ్ నెం. 3 : తూర్పు : డి.నెం. 247/ఏ కి చెందిన భూమి, దక్షిణం : బి. ఏడుకొండలు మరియు ఇతరులకు చెందిన ఆస్తి, పడమర : బి. చంద్రయ్య మరియు ఇతరులకు చెందిన ఆస్తి, ఉత్తరం : వెలగశెట్టి రాఘవయ్య మరియు ఇతరులకు చెందిన ఆస్తి, య. 0.25 సెంట్లు (రిజిస్టర్ సేల్ డీడ్ నెం. 1283/1987, తేది : 20-07-1987)

రిజర్వు ధర : రూ. 82,88,000/- ధరావత్తు : రూ. 8,28,800/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

ఆస్తి నెం. 8 : శ్రీ ఘంటా సాయి దివ్య గారి పేరిట గుంటూరు జిల్లా పట్టిచెరుకూరు మండలం, వింజనంపాడు గ్రామం & పంచాయితీ, కొర్నెపాడు శివారు, లైబ్రరీ దగ్గర, దగ్గరి డోర్ నెం. 11-46, కొర్నెపాడు, డి.నెం. 611 & 611/1 వద్ద 1016.80 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ నివాస స్థలమునకు హద్దులు : తూర్పు : ఎన్. నాగరత్నమ్మ గారి ఆస్తి – 143.0 అ॥, దక్షిణం : కె. చిన్న సాంబయ్య గారి ఆస్తి – 64.0 అ॥, పడమర : ఎ. వెంకటరావు గారి ఆస్తి – 143.0 అ॥, ఉత్తరం : 4 గ॥ వెడల్పు గల రోడ్డు – 64.0 అ॥. (రిజిస్టర్ సేల్ డీడ్ నెం. 2009/2011, తేది : 27-05-2011)

రిజర్వు ధర : రూ. 25,40,000/- ధరావత్తు : రూ. 2,54,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

ఆస్తి నెం. 9 : శ్రీ ఘంటా జగన్నాధరావు గారి పేరిట గుంటూరు జిల్లా చిలకలూరిపేట మండలం, గనిపనివారిపాలెం గ్రామం & పంచాయితీ, గనిపనివారిపాలెం నుండి యడ్లపాడు వెళ్ళు రోడ్డు, కుక్కపల్లివారిపాలెం, డి.నెం. 204 వద్ద 2400 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలమునకు హద్దులు : తూర్పు : సర్కారు రోడ్డు – 132.0 అ॥, దక్షిణం : జి. వెంకటేశ్వరరెడ్డి గారి ఆస్తి – 163.0 అ॥, పడమర : విక్రేతలకు చెందిన ఆస్తి – 132.0 అ॥, ఉత్తరం : కె. పూర్ణ చంద్రరావు గారి ఆస్తి – 163.0 అ॥. (రిజిస్టర్ సేల్ డీడ్ నెం. 83/1987, తేది : 22-01-1987)

రిజర్వు ధర : రూ. 39,93,000/- ధరావత్తు : రూ. 3,99,300/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం **https://www.ibapi.in** మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్ : **www.unionbankofindia.co.in** నందు చూడగలరు. అధీకృత అధికారి / చీఫ్ మేనేజర్ గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం **Mail ID: arb.vijayawada@unionbankofindia.bank** లో సంప్రదించవచ్చు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 లోని రూలు 8(6)/ రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన
15 రోజుల అమ్మకం నోటీసు
చెల్లించవలసిన బకాయిలను పూర్తిగా చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదీన ఈ-వేలం అమ్మకం నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీత / సహబాధ్యతగల వారికి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 8(6) రూలు 9(1) క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.

తేది : 06-07-2023
ప్రదేశం : విజయవాడ

అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ

సాక్షి సండే క్లాసిఫైడ్స్

II వ పేజీ తరువాయి

WANTED

■ గుంటూరు కృష్ణనగర్ లో బేకరీ ఎదురుగా పనిచేయుటకు ఆడవారు కావలెను. లోకల్ వారికి మాత్రమే. జీతం 12,000/- సంప్ర: 7799496666

■ సైబర్ డెంటల్ క్లినిక్స్ నందు పనిచేయుటకు లేడీ డెంటల్ చైర్ అసిస్టెంట్స్ కావలెను. బృందావన్ గార్డెన్స్, గుంటూరు. ✆8919067356

■ సైబర్ డెంటల్ క్లినిక్స్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్(PRO) కావలెను. బృందావన్ గార్డెన్స్, గుంటూరు. ✆8500451221

■ మెస్సో ఫారం గుంటూరు నందు పని చేయుటకు ఫీల్డ్ మేనేజర్స్(1), ఎగ్జిక్యూటివ్స్(5), CRE (1) సంప్ర: 9154976551, 9154976552

■ వాచ్‌మెన్ ఆయా కావలెను. శ్యామలానగర్ లోని డాక్టర్‌గారి ఇంటి దగ్గర పనిచేయుటకు భర్త వాచ్‌మెన్‌గా భార్య ఆయాగా కావలెను. ఉచిత వసతి కలదు. యర్రాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, కొత్తపేట, గుంటూరు. సం॥ 9398281363, 9618955448

■ ప్రముఖ జంట్స్ టైలర్ షాపు నందు పనిచేయుటకు అనుభవం కలిగిన సఫారి సూట్, ప్యాంట్ మేకర్, షర్ట్ మేకర్, కటింగ్ మాస్టర్ కావలెను ✆7032663264

■ APSACS MMS-PU మంగళగిరి నందు పనిచేయుటకు ప్రాజెక్ట్ మేనేజర్ కావలెను. జీతం : 21000 Qul: MSW / MA (Sociology) ✆9676181069, Mail:mms_psh@yahoo.com

■ Wanted Computer Operator. Cont: Gunturuvari thota, Guntur ✆9848134028, 8332004478

■ గుంటూరులోని ప్రముఖ ఆఫీస్ నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ అర్జెంటుగా కావలెను. మంచిజీతం. సంప్ర॥ ✆9966201478

■ తెనాలి హాల్‌మార్క్ సెంటర్‌లో వర్క్ చేయుటకు 10th చదివిన కంప్యూటర్ నాలెడ్జి గల యువకులు కావలెను. తెనాలి లోకల్ వారికి ప్రాధాన్యత. సంప్ర ✆9885692956

■ గుంటూరు బస్టాండ్ దగ్గర ప్రముఖ సంస్థ నందు వర్క్ చేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. జీతం:8-10 వేలు. సంప్ర॥ ✆8297923754

■ నర్సులు (ANM, GNM) కావలెను. గుంటూరు కొత్తపేటలోని యర్రాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో పని చేయుటకు నర్సులు, PRO కావలెను. సం॥ 9398281363, 9618955448

■ ప్రముఖ రియల్‌ఎస్టేట్ కంపెనీలో పని చేయుటకు అనుభవం కలిగిన అకౌంటెంట్ కావలెను. సంప్ర॥ 9493241199, 9985376028

■ ప్రముఖ స్పిన్నింగ్ మిల్ నందు పనిచేయుటకు అనుభవం వున్న ఎలక్ట్రీషియన్స్ కావలెను. అర్హత: ITI, Diploma వసతి కలదు. జీతం+PF+ESI కలదు. సంప్ర॥ 9052532466

■ సూపర్‌వైజర్స్, క్వాలిఫైడ్ రిసెప్షనిస్ట్, వాచ్‌మెన్స్ కావలెను. అహల్య నర్సింగ్ హోమ్, శివాలయం వెనుక, కొత్తపేట, గుంటూరు. 9246427459

■ Kanna Schools, Guntur require English, Maths, Science and Computer Faculty and Mother Teachers, Care takers and Tutors. Whatsapp✆ 9440644248

■ తెనాలి & గుంటూరు Mee Shoo లాజిస్టిక్స్ లో పనిచేయుటకు డెలివరీ బాయ్స్ కావలెను. జీ 20-25వేలు, ఆఫీస్ స్టాఫ్(11వేలు) కావలెను. సంప్ర॥ 7386214432, 8374533334

■ Wanted teachers for primary classes, P.E.T(English Medium) మరియు ఆయాలు కావలెను. Montessori E.M School, Nagarampalem, GNT. Ph. 8121400100

■ ప్రముఖ సంస్థలో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ మార్కెటింగ్ చేయుటకు యువతీ/యువకులు, రిటైర్డ్ ఉద్యోగులు, విద్యావంతులైన గృహిణుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. 9878784553

■ M.P. సుదర్శనం & సన్స్ H.P. పెట్రోల్ బంక్ నందు పనిచేయుటకు పంప్‌బాయ్స్ /గార్డ్స్ కావలెను. సంప్ర: హిందూ కాలేజి జంక్షన్, గుంటూరు. 8885008882

■ యూరప్‌లో అందరికి జాబ్స్ అన్ని రకాల పనులు ఉద్యోగాలు కలవు. ఆడ మరియు మగవారికి, వయస్సు 20-50, 10th పాస్/ఫెయిల్, అడ్వాన్స్ కట్టక్కరలేదు. అగ్రిమెంట్ ఇవ్వబడును. మీరు యూరప్‌లో పని చెయ్యాలనుకుంటే సంప్ర: 8019520131

■ Tally నందు అనుభవం కలిగిన వారు 10th క్లాస్ చదివిన గుమస్తా మరియు ముఠావాళ్ళు కావలెను. గుంటూరు సిటీ లోకల్ వారు మాత్రమే సంప్రదించగలరు. సెల్: 8142842888, 8712346578

■ గుంటూరులోని హాస్పిటల్ నందు లేడీ మేనేజర్ మరియు ANM, GNM, గైనకాలజి అనుభవం ఉన్న లేడీ నర్సింగ్ స్టాఫ్ కావలెను. సంప్ర॥ 9392192213

■ గుంటూరు ఇన్నర్ రింగురోడ్డు నందు కార్ వాష్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. వసతి కల్పించబడును. సంప్ర: 9966877539, 7780262404

■ Wanted Mother Teachers (Nur, Lkg and Ukg) Sumedha High School, NGGO's Colony, Main Road, GNT. 522004, Ph: 9440884154

■ లేడీ టెలికాలర్స్ కావలెను. అర్హత: Inter to Degree, జీతం: 7000/- to 12000/-, Time: 9:30am to 5:30pm. అడ్రస్: RTC బస్టాండ్ దగ్గర, గుంటూరు. 7671080354

■ నరసరావుపేట, చిలకలూరిపేట, వినుకొండ, సత్తెనపల్లి, పిడుగురాళ్ల బ్రాంచ్‌ల నందు మార్కెటింగ్ చేయుటకు యువతీ/ యువకులు కావలెను. అర్హత: ఏదైనా డిగ్రీ, జీతం: 15000/- TA+DA ఇవ్వబడును. శ్రీరామ్ చిట్స్ ఇండియా ప్రై.లి. నరసరావుపేట. 9347224124, 9985299916

■ గుంటూరు నగరంలోని గల ఆఫీసులో పనిచేయుటకు ట్రైనింగ్, డ్రైవింగ్ తెలిసిన జూనియర్ లాయర్లు & జీతం 10th చదివిన డ్రైవర్లు కావలెను. ✆7207007725 / 9666114363

■ బాపట్ల నందు గల ప్రముఖ టుబాకో ఫారం (బటాణి) నందు పనిచేయుటకు మెకానిక్, హెల్పర్లు, టెక్నీషియన్లు, వర్కర్లు కావలెను. 9949949690, 9502669942

■ GNT సిటీలోని ప్రముఖ బార్ & రెస్టారెంట్ నందు పనిచేయుటకు వెయిటర్లు, క్లీనర్లు, వంట మాస్టర్లు P/T కావలెను. భోజన వసతి కలదు ✆9160320319, 9581277188

■ పెదకాకానిలోని టుబాకో కంపెనీ నందు పని చేయుటకు హెవీడ్రైవింగ్ లైసెన్స్ గల లారీ డ్రైవర్లు కావలెను. పెదకాకాని పరిసర ప్రాంతాలలో వారికి ప్రాధాన్యత ✆9301830688, 7659028880

■ పంజాబ్ నేషనల్ బ్యాంక్ మెట్‌లైఫ్ డిస్ట్రిబ్యూషన్ మేనేజర్స్ ఇన్సూరెన్స్ మేనేజర్స్ కావలెను. P/T వర్క్ ఫ్రమ్ హోమ్, ఫిక్స్‌డ్ శాలరీ+ఇన్సెంటివ్స్ మార్కెటింగ్ & రిటైర్డ్ పర్సన్‌కి ప్రాధాన్యత. 9949839400

■ రాజధాని రైతుబజారులో పనిచేయుటకు వర్కర్స్ (స్త్రీ/పు) కావలెను. జీతం: స్త్రీలకు-10వేలు, పురుషులు-12వేలు. వ:18-35సం॥లోపు. సంప్ర॥ NRT స్టేడియం ప్రక్కనందు, కృష్ణనగర్ నవీన్‌షేడ్ Opp:✆8008984078

■ B.Sc / M.Sc Micro Biology candidates required at micro lab, micro biology lab work. Sal:15000 on wards✆6309377807

■ శ్రీరామ్‌చిట్స్ ఇండియా ప్రై॥లి॥ గుంటూరు, చిలకలూరిపేట, మంగళగిరి, తెనాలి, బాపట్ల, రేపల్లె, పొన్నూరు, కర్లపాలెం, చెరుకుపల్లి, నరసరావుపేట, పిడుగురాళ్ళ, సత్తెనపల్లి, వినుకొండ, మాచర్ల,దాచేపల్లి & గుంటూరు రూరల్ ఏరియాలలో వర్క్ చేయుటకు ట్రైనీ ఎగ్జిక్యూటివ్ కావలెను. Qul: MBA, Age 35సం॥ లోపు. జీతం:18000+ అలవెన్సులు✆9100042655, 9347224124

■ Wanted Experienced Dedicated Teachers to teach 3rd to 7th (Maths & Social). GKR High School, A.T.Agraharam, Patabhipuram, GNT. Ph : 98850 28725, 99591 27256

■ జాబ్స్ : డైలీ పేమెంట్ 400/- మార్కెటింగ్ బాయ్స్ కావలెను, సెక్యూరిటీ గార్డులు, ఆయాలు, టెలీకాలర్‌లు కావలెను. ✆ 89853 83633 / 89855 97933

■ మా యొక్క ప్రముఖ సంస్థకు మొబైల్ ద్వారా సమాచారం పంపుతూ వారం వారం అధిక ఆదాయం సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సాప్ చేయండి. కాల్ చేయండి. 95736 33520, 90636 33520.

■ ప్రముఖ సంస్థకు మాయొక్క మొబైల్ ద్వారా సమాచారం పంపుతూ వారం వారం అధిక ఆదాయం సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సప్ చేయండి. 88854 86421.

■ Wanted on / off line Software Trainers, Home Tutors. Contact: ✆ 9393 222 345

■ గుంటూరులో ప్రముఖ కంపెనీలో టాలీ, కంప్యూటర్‌లో అనుభవం కలిగిన చార్టెడ్ అకౌంటెంట్, 100 మందిని మెయింటెన్ చేయగలిగిన హెచ్.ఆర్. ఎగ్జిక్యూటివ్ కావలెను. ✆ 94400 33532

■ గుంటూరులో ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు 7 సం॥ అనుభవం ఉన్న ట్రాన్స్‌పోర్టు సూపర్‌వైజర్ కావలెను వారికి మంచి డ్రైవర్ బ్యాంక్ ఉండాలి. ✆ 97033 33447

■ పిల్లల ఇంటివద్దనే ఉండి ఇంటిపని, వంటపని లేదా చిన్నపిల్లలను చూసుకొనుటకు ఆయాలు, బేబి కేర్‌టేకర్స్ అనుభవం గల వారు కావలెను. మంచిజీతం ✆ 78158 35561 / 91608 35559

■ తెనాలి దగ్గర దుగ్గిరాల ప్రముఖ కాఫీ పరిశ్రమలో పనిచేయుటకు మగవారు కావలెను. వయస్సు 19-40 సంవత్సరాల లోపు. ESI & PF & రూం + భోజన సదుపాయం కలదు. ✆ 8096162888, 98489 77494, 80961 61888.

■ నర్సారావుపేటలోని ప్రముఖ ఆక్వా కంపెనీలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. ✆ 99089 74861

■ అకౌంటెంట్ కావలెను: ఆడిట్ ఆఫీసులో 2 సం॥లు అనుభవం గలవారికి ప్రాధాన్యత, జీతం: 15000-20,000, గుంటూరు సిటీ. సంప్ర: 9666430163. kamepalliexports858@gmail.com

■ తెనాలి నటరాజ్ జ్యువెలరిమార్ట్‌లో పనిచేయుటకు ఎకౌంటెంట్ కావలెను శాలరీ 25000/- + ఇన్సెంటివ్స్ సం॥ ✆ 99855 55605

■ నరసరావుపేట: ప్రముఖ అగ్రికల్చర్ ఇంప్లిమెంట్ సంస్థ నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ & జూనియర్ అకౌంటెంట్ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. ఫోన్ : 7447374474

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడీవార్డెన్స్, ఆయాలు, భార్యభర్తలు, డ్రైవర్స్ కావలెను. Ph: 9391036931, 9246585901

■ హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ:18K. హైదరాబాద్ Ph: 9640258899, విజయవాడ Ph:9640648899

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని విశ్వసించేముందు పరిశీలించి వివేకవంతంగా ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి గుంటూరు

ఆదివారం । 9 । జూలై । 2023




వెంకన్న సన్నిధిలో హైకోర్టు జడ్జి

చిలకలూరిపేటటౌన్: బొప్పూడి కొండపై శ్రీవెంక టేశ్వరస్వామిని ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్ శనివారం దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు.



నిమ్మకాయల ధరలు

తెనాలిటౌన్: తెనాలి మార్కెట్‌యార్డులో శని వారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.1,000, గరిష్ట ధర రూ.2000, మోడల్ ధర రూ.1,400 వరకు పలికింది.



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం శనివారం 519.30 అడుగుల వద్ద ఉంది. శ్రీశైలం జలాశయం నుంచి సాగర్‌కు 1,350 క్యూసెక్కులు వచ్చి చేరుతోంది.



గుంటూరు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న పార్టీ జిల్లా అధ్యక్షుడు డొక్కా మాణిక్య వరప్రసాద్, ఎమ్మెల్సీలు మర్రి రాజశేఖర్, చంద్రగిరి ఏసురత్నం, మాజీ ఎంపీ మోదుగుల తదితరులు

చెక్కుచెదరని సంక్షేమ స్ఫూర్తితో జన జీవితాలపై బలమైన ముద్రవేసిన మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంత్యుత్సవం శనివారం వైభవంగా జరిగింది. ఊరూవాడా ఉప్పొంగింది. అమరశేఖరునికి నీరాజనం పలికింది. జనా'కర్షక' రూపానికి ప్రజాగళం జయ జయధ్వానాలు చేసింది. మరణం లేని మహానేతా.. మా గుండెల్లో నీ రూపం సజీవం అంటూ కీర్తించింది. వైఎస్సార్ సీపీ శ్రేణులు అన్నదానాలు, పండ్ల పంపిణీతో సేవా స్ఫూర్తిని చాటాయి. రాజర్షికి నిజమైన నివాళి అర్పించాయి.

జన'శేఖర'.. అజరామర

నీ'రాజ'నం

- వైభవంగా వైఎస్సార్ జయంత్యుత్సవం
- మనసారా స్మరించుకున్న ప్రజలు
- వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో విస్తృత సేవా కార్యక్రమాలు
- అన్నదానాల నిర్వహణ, రోగులకు పండ్లు పంపిణీ



గుంటూరు బృందావన్ గార్డెన్స్‌లో వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి

సాక్షి ప్రతినిధి, గుంటూరు: దేశ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో సరికొత్త సంక్షేమ అధ్యాయాన్ని లిఖించిన ఘనత వైఎస్ రాజశేఖరరెడ్డికి మాత్రమే దక్కుతోందని, అందుకే సంక్షేమ పాలన గురించి ఎక్కడ ప్రస్తావించాల్సి వచ్చినా.. అది వైఎస్సార్‌కు ముందు.. ఆ తర్వాత అని చెప్పుకోవాల్సి ఉంటుందని వక్తలు పేర్కొన్నారు. అనునిత్యం ప్రజల శ్రేయస్సు గురించే తపించారు కనుకనే ఆయన జనం మదిలో చిరస్థాయిగా నిలిచారన్నారు. మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంత్యుత్సవం గుంటూరు జిల్లా వ్యాప్తంగా వైభవంగా జరిగింది. వైఎస్సార్ సీపీ గుంటూరు జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు డొక్కా మాణిక్య వరప్రసాద్, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, నగర మేయర్ కావటి మనోహర్‌నాయుడు, మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాలరెడ్డి, పార్టీ సీఈసీ సభ్యుడు తాడిశెట్టి మురళీమోహన్, డెప్యూటీ మేయర్ షేక్ సజిల, ఇతర అనుబంధ విభాగాల నేతలు పాల్గొన్నారు.

- ఎమ్మెల్సీ, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి ఆధ్వర్యంలో ఆయన కార్యాలయంలో వైఎస్సార్ జయంత్యుత్సవం జరిగింది. కార్యక్రమంలో అప్పిరెడ్డితోపాటు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్, పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.
- తూర్పు నియోజకవర్గం రామిరెడ్డితోట, నందివెలుగురోడ్డు, పొన్నూరు రోడ్డు, అంబేడ్కర్ నగర్, నెహ్రూనగర్, బ్రహ్మానందరెడ్డి స్టేడియం సమీపంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో వైఎస్సార్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ముస్తఫా, మహిళా నేత నూరి ఫాతిమా పాల్గొన్నారు.
- పశ్చిమ నియోజకవర్గంలో జరిగిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మద్దాళి గిరి, ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం తదితరులు పాల్గొన్నారు.
- స్వామి థియేటర్ సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహం వద్ద విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందజేశారు. శ్రీరామ్‌నగర్‌లో పండ్లు పంపిణీతోపాటు మొక్కలు నాటారు. ఆయా కార్యక్రమాల్లో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు, పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.
- జెడ్పీ క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా పాల్గొన్నారు. కార్యక్రమంలో కత్తెర సురేష్ కుమార్, జెడ్పీ వైస్ చైర్మన్ బత్తుల అనురాధ, పొన్నూరు జెడ్పీటీసీ రమేష్, వట్టిచెరుకూరు జెడ్పీటీసీ వెంకటలక్ష్మి పాల్గొన్నారు.
- మంగళగిరిలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు. పలుచోట్ల అన్నదానాలు నిర్వహించారు.
- గుంటూరులోని ప్రత్తిపాడు పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి మేకతోటి సుచరిత, మచిలీపట్నం పోర్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ మేకతోటి దయాసాగర్ తదితరులు పాల్గొన్నారు.
- ఆర్టీసీ వైఎస్సార్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలోనూ వైఎస్సార్ జయంత్యుత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే షేక్ మహమ్మద్ ముస్తఫా పాల్గొని బస్టాండ్ ఆవరణలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.
- గుంటూరు వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ కార్యాలయంలో వైఎస్సార్ విగ్రహం వద్ద నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు, గుంటూరు బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు పోలూరి వెంకటరెడ్డి, బార్ కౌన్సిల్ మెంబర్ రోళ్ల మాధవి తదితరులు పాల్గొన్నారు.
- పొన్నూరు పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయం, ఐలాండ్ సెంటర్ ప్రాంతాల్లో మహానేత జయంత్యుత్సవం జరిగింది. నాయకులు భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మార్కెట్ యార్డు చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, ఎంపీపీ భవనం పద్మలీల తదితరులు పాల్గొన్నారు.
- తాడికొండ నియోజకవర్గం వేములూరిపాడు, ఫిరంగిపురంలోని శాంతిపేట, రేపూడిలో, అల్లం వారిపాలెం, 113తాళ్లూరు గ్రామాల్లోని పలు ప్రాంతాల్లో వైఎస్సార్ విగ్రహాలకు జెడ్పీచైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్, పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు బత్తుల బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు. వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.
- తెనాలి రణరంగచౌక్‌లోని వైఎస్ కాంస్య విగ్రహానికి పార్టీ నాయకులతో కలిసి మున్సిపల్ చైర్‌పర్సన్ ఖలేదా నసీమ్ పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

తనువు చాలించి.. ముగ్గురికి కొత్త జీవితం

బ్రెయిన్‌డెడ్ అయిన మహిళ అవయవదానం



రమాదేవి (ఫైల్)

ఇంకొల్లు (చినగంజాం): తాను తనువు చాలించినా.. అవయవదానం ద్వారా మరో ముగ్గురికి కొత్త జీవితాన్నిచ్చింది ఆ మహిళ. బాపట్ల జిల్లా ఇంకొల్లు మండలంలోని గంగవరం గ్రామానికి చెందిన ఈదర గోవింద రెడ్డి భార్య రమాదేవి (55) ఈనెల 3వ తేదీ హైదరాబాద్‌లో తన మేనల్లుడు తులసిరెడ్డితో కలిసి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సమయంలో ఆటో ఢీకొంది. ఈ దుర్ఘటనలో ఆమె చేతికి తీవ్ర గాయమై ఆమె ఆటోపై పడిపోయింది. ఆ సమయంలో ఆమె తలలో ఆటోకు బిగించి ఉన్న ఇనుప చువ్వలు దిగిపోయి ఆమెకు తీవ్ర రక్త స్రావమైంది. స్థానికుల సాయంతో ఆమెను ఆస్పత్రికి తరలించగా వైద్యులు ఆమె బ్రెయిన్ డెడ్ అయిందని చెప్పారు. దీంతో కుటుంబ సభ్యులు ఆమె అవయవాలను దానం చేసేందుకు నిర్ణయించుకొని తెలంగాణలోని జీవన్‌దాన్ సంస్థను సంప్రదించారు. సంస్థ ప్రతినిధులు హాస్పిటల్‌కు చేరుకొని లివర్‌ను, కార్నియాలను ఈనెల 7న సేకరించారు. రమాదేవి కుటుంబ సభ్యుల నిర్ణయం ముగ్గురికి కొత్త జీవితాలను ప్రసాదించింది.

రైతు బాంధవుడు డాక్టర్ రాజన్న



రైతులకు పరిహారం చెక్కు అందజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, ఎమ్మెల్సీ ఏసురత్నం, నాయకులు

ఫిరంగిపురం: రైతు బాంధవుడు డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి అని జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా కొనియాడారు. స్థానిక సెయింట్ పాల్స్ ఆడిటోరియంలో డాక్టర్ వైఎస్సార్ జయంతిని పురస్కరించుకొని రైతు దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. 2022 ఖరీఫ్‌లో పంట నష్టపోయిన రైతులకు వైఎస్సార్ ఉచిత పంటల బీమా ద్వారా పరిహారం అందించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కత్తెర హెనీక్రిస్టినా మాట్లాడుతూ వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో నిలిచిపోయారన్నారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతుల సంక్షేమం కోసం ప్రతి గ్రామంలో రైతుభరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి వాటిద్వారా సబ్సిడీతో కూడిన నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందజేస్తున్నట్లు తెలిపారు. అంతేకాక ప్రకృతి వైపరీత్యాల సమయంలో రైతులు నష్టపోకుండా ఉండేందుకు వారికి పంటనష్ట పరిహారం అందిస్తున్నారన్నారు. రైతుల కోసం ఇంతటి గొప్ప పథకం ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి మరే రాష్ట్రంలోనూ లేరన్నారు. అనంతరం రైతులకు పరిహారం చెక్కును అందజేశారు. కార్యక్రమానికి ముందుగా డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్, ఎమ్మెల్సీ ఏసురత్నం, పరిశీలకుడు బి.బ్రహ్మానందరెడ్డి, జేసీ రాజకుమారి, పురుషోత్తం, జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి కత్తిరేణమ్మ, పార్టీ మండల అధ్యక్షుడు మార్పుల శివరామిరెడ్డి, చిట్టా అంజిరెడ్డి, వైస్ ఎంపీపీ జి.చంద్రం, కె.చిన్నప్పరెడ్డి, పి.జేమ్స్ ఇన్నయ్య, వెంకట్రామిరెడ్డి, పి.రఘు, వీరయ్య, మెల్కియా, రైతులు పాల్గొన్నారు.

సంక్షేమ సేద్యంతోనే రాష్ట్ర ప్రగతి

- ఏపీ వ్యవసాయ, సహకార మార్కెటింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ చిరంజీవిచౌదరి
- ఎన్జీరంగా వర్సిటీలో రైతు దినోత్సవం
- ఉత్తమ రైతులకు పురస్కారాలు



ఉత్తమ మహిళా రైతుకు పురస్కారం అందిస్తున్న చిరంజీవిచౌదరి, విష్ణువర్ధన్‌రెడ్డి

గుంటూరు రూరల్: రాష్ట్ర ఆర్థిక ప్రగతి ముఖ్యంగా వ్యవసాయ రంగంపైనే ఆధారపడి ఉందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ చిరంజీవిచౌదరి చెప్పారు. శనివారం నగర శివారుల్లోని లాంఫాం వ్యవసాయ పరిశోధన స్థానంలోని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంత్యుత్సవం సందర్భంగా రైతు దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథి చిరంజీవి చౌదరి వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం చౌదరి మాట్లాడుతూ వ్యవసాయాన్ని వ్యాపారాత్మకంగా ఆలోచించినప్పుడే రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుందని చెప్పారు. పంట మార్పిడి పద్ధతులు పాటించాలని ఆరోగ్యకర పంటల ఉత్పత్తి దిశగా ముందుకు సాగాలన్నారు. వర్సిటీ వీసీ డాక్టర్ ఎ.విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రైతు సాధికారతకు వర్సిటీ చేస్తున్న కృషిని వివరించారు. ఆంధ్రప్రదేశ్ అగ్రిమిషన్ శాశ్వత సభ్యుడు డాక్టర్ ఎం.చంద్రశేఖరరెడ్డి, ఏపీ సీడ్స్ సర్టిఫికేషన్ అథారిటీ డైరెక్టర్ డాక్టర్ ఎ.త్రివిక్రమరెడ్డి మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, కార్యక్రమాల గురించి వివరించారు. అనంతరం సేద్యంలో వినూత్న విధానాలు అవలంబిస్తున్న 8 మంది రైతులు వీర్లపాడు గ్రామానికి చెందిన ఎ.మోహనరెడ్డి, వెనిగండ్లకు చెందిన పి.రాజమ్మ, కె.పద్మ, లక్ష్మీప్రసన్న రేవేంద్రపాడుకు చెందిన కె.జయ, వట్టిచెరుకూరుకు చెందిన శ్రీనివాసరావు, జొన్నలగడ్డకు చెందిన భాగ్యలక్ష్మి, కొత్తరెడ్డిపాలెంకు చెందిన వెంకటరామకృష్ణారెడ్డికి ఉత్తమ రైతు పురస్కారాలు అందించి సన్మానించారు. 17 మంది రైతులకు వరి, పత్తి, కంది, విత్తనాలు అందించారు. పలు పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు, రైతులకు బయోఫెర్టిలైజర్ కిట్లు అందజేశారు. అనంతరం మొక్కలు నాటారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ జి.రామారావు, పరిశోధన సంచాలకురాలు డాక్టర్ ఎల్.ప్రశాంతి, విస్తరణ సంచాలకుడు డాక్టర్ ఎ.సుబ్బరామిరెడ్డి, గోరంట్ల కార్పొరేటర్ యర్రంశెట్టి పద్మ పాల్గొన్నారు.

కోట్లాది ప్రజల నిత్య స్మరణీయుడు మహానేత వైఎస్సార్



జెడ్పీలో మహానేత విగ్రహానికి నివాళులర్పిస్తున్న క్రిస్టినా

గుంటూరు ఎడ్యుకేషన్‌: కోట్లాది ప్రజల గుండెల్లో నిత్య స్మరణీయునిగా నిలిచిన మహానేత వైఎస్సార్ ఆశయాల బాటలో పయనిస్తున్న సీఎం వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలంతా అండగా నిలవాలని జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా పేర్కొన్నారు. మహానేత వైఎస్సార్ జయంతి సందర్భంగా శనివారం జెడ్పీ క్యాంపు కార్యాలయ ఆవరణలోని ఆయన విగ్రహానికి జెడ్పీటీసీ సభ్యులతో కలసి పూలమాల అలంకరించి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా హెనీ క్రిస్టినా మాట్లాడుతూ ఎన్నో సవాళ్లను అధిగమించి, ఆదర్శ నాయకునిగా ముందుండి రాష్ట్రాన్ని సీఎం వై.ఎస్. జగన్ ప్రగతి పథంలో నడిపిస్తున్నారని తెలిపారు. ఆయన చెబుతున్న విధంగా రాబోవు ఎన్నికల్లో 175 అసెంబ్లీ స్థానాలకు 175 సాధించే విధంగా ప్రజలంతా ఆయనకు అండగా ఉండి, అఖండ విజయం అందించాలని కోరారు. కార్యక్రమంలో కత్తెర సురేష్ కుమార్, జెడ్పీ వైస్ చైర్మన్ బత్తుల అనురాధ, పొన్నూరు జెడ్పీటీసీ సభ్యుడు రమేష్, వట్టిచెరుకూరు జెడ్పీటీసీ సభ్యురాలు వెంకటలక్ష్మి, చేబ్రోలు పార్టీ నాయకుడు గోవిందరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉండవల్లిలో యాత్ర సినిమా ప్రదర్శన

తాడేపల్లి రూరల్ : దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి 72వ జయంతి సందర్భంగా శనివారం వైఎస్సార్ సీపీ ఉండవల్లి పార్టీ కన్వీనర్ దంటు గోవర్ధనరెడ్డి ఆధ్వర్యంలో యాత్ర చలనచిత్రాన్ని ప్రదర్శించారు. ఉండవల్లి ప్రజలు భారీగా తరలి వచ్చి చిత్రాన్ని తిలకించారు.

సంక్షేమ సంతకం.. చెరిగిపోని జ్ఞాపకం వై.ఎస్

ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి

పట్నంబజారు: తన సంక్షేమ సంతకంతో చెరిగిపోని జ్ఞాపకం మిగిల్చిన మరణం లేని మహానాయకుడు దివంగత మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి అని ఎమ్మెల్సీ, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి కొనియాడారు. మహానేత వైఎస్సార్ జయంతిని పురస్కరించుకుని బృందావన్ గార్డెన్స్‌లోని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అప్పిరెడ్డి మాట్లాడుతూ జనం గుండెల్లో వై.ఎస్. సంక్షేమ శ్రామికుడని కీర్తించారు. ప్రతి పేదవాడికీ ప్రయోజనం చేకూర్చుతున్న సంక్షేమ పథకాల సాక్షిగా 'రాజన్న అమరం – ప్రజల గుండెల్లో పదిలం' అని స్పష్టం చేశారు. దేశ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో సరికొత్త సంక్షేమ అధ్యాయాన్ని లిఖించిన ఘనత వై.ఎస్. రాజశేఖరరెడ్డికి మాత్రమే దక్కుతుందని తెలిపారు. అనునిత్యం ప్రజల శ్రేయస్సు గురించే తపించారు కనుకనే ఆయన జనం మదిలో ప్రజల మనిషిగా నిలిచారని పేర్కొన్నారు. పేదల కోసం నాడు వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకంతో రెండు అడుగులు వేస్తే... ఆయన వారసుడిగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరో రెండు అడుగులు ముందుకు వేసి, ప్రతి పేదవాడి ఆరోగ్యానికీ భరోసా కల్పిస్తూ అనుక్షణం వైఎస్సార్‌ను గుర్తు చేస్తూనే ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బత్తుల దేవానంద్, కార్పొరేటర్లు ఈచంపాటి వెంకటకృష్ణ(ఆచారి), అంబేడ్కర్, అచ్చాల వెంకటరెడ్డి, బూసి రాజలత, డాక్టర్ బండ్లమూడి రోజా, గీతా మందిరం ఛైర్మన్ వెలుగూరి రత్నప్రసాద్, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పరిశపోగు శ్రీనివాసరావు, పార్టీ నేతలు అత్తోట జోసఫ్, కాకి శ్రీను, సోమి కమల్, సింగు నరసింహారావు, మాదాసు కిరణ్, గంగాధరరెడ్డి, స్టాలిన్, మంత్రి మహానంది, ఓర్సు శ్రీనివాసరావు, ఐతి సతీష్, తాడేపల్లి విజయకృష్ణ శర్మ, భాగ్యారావు, రెడ్డి కోటేశ్వరరావు, కాటూరి విజయ్ పాల్గొన్నారు.



ఉద్దండరాయునిపాలెంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బాపట్ల ఎంపీ నందిగం సురేష్, నేతలు

● రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

మంగళగిరి:నగరంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం చెందాడు. విజయవాడ నగరంలోని వించిపేటకు చెందిన షేక్ రైహాన్ మొహమ్మద్ (19) కంప్యూటర్ గ్రాఫిక్స్ వర్కర్‌గా పని చేస్తున్నాడు. ద్విచక్ర వాహనంపై శనివారం జాతీయ రహదారి పక్కనున్న హోటల్‌కు వచ్చాడు. భోజనం చేసిన తర్వాత విజయవాడకు బయలుదేరాడు. మార్గంమధ్యలో తెనాలి రోడ్డులో బ్రిడ్జి దగ్గర లారీని ఓవర్ టేక్ చేసే యత్నంలో దాన్ని ఢీకొట్టాడు. తలకు తీవ్ర గాయమై రైహాన్ అక్కడికక్కడే మృతి చెందాడు.